"కోటతలుపులు"

నైతే పెందుకుబ్బరగానని నాకేమీ తెలి
స్తు యదని, తెలిసిండల్లా ఒక్కడబ్బు
హుబరా చెయ్యటం, ఆఖ్ధ మాడటం ఊరి
బాద తిరగటమేనని ఆయనకు గట్టి నమ్మ
ం అందుకనే 'చూడండి వాణేమున్నా
నికంటా 'ఆచ్చే' కూడా అయ్యాడు
కిపోమాపో యింకెంతసేపు? ఆముచ్చట
కాస్తా తీర్చుకుంటే గుమ్మానికి తోరణం
కట్టుకుని యిట్టే మరో సంక్రమణానికల్లా
చ్చుగా కోడలు కడికట్టుతో పాపాయిని
త్తుకోబోతే ఎందుకొచ్చినమాటలు? చిన్న
పనుంటే వాడికా మీకా మీరు నేను
ంతకాలం క్రమపడినా, ఎంత చీయా
సెత్తరు కూడబెట్టి, ఆవాలు ముద్దచేసినా
వాడికోసమేగదా కర్చుపెట్టుకో నివ్వండి
కూటరు రోజులుపోతే అదే తెలిసివస్తుంది.'
అని అమ్మ ఎంత యిచ్చకంగా చెప్పినా
నాన్న నికారంగా 'పోనిద్దూ వాడికా-
ఫాయదా పెద్దమనిషి తరహా రావటం నా
కళ్ళతో నేను చూడను నీకెందు కాపిచ్చు
తీగై వంగనిది గ్రూపై వంగుతుందా బుద్ధి
వుండో బుద్ధిలేకో చేసామా, పిల్లను మన్న
న్నట్లు లేపామాపో వస్తుంది బుద్ధిమంతు
డాలు, చక్కగా పనీ పాటావుంది
ఏదన్నా చెబితే యిట్టే గ్రహించుకుం
టుంది. కాని వీడో పచ్చిదొంగ- అబ
ద్ధాలోరు- అడ్డమైన వెధవల్తో బుజాలు
బుజాలు రాసుకుంటూ పూరమ్మట తిరగ
మంటే అందుకు తప్ప ఎందుకూ పనికి
రాడు ఘనాపాటి అన్నానని గుర్తుం
చుకో, 'అంటాడు అమ్మ 'కళ్ళ నీళ్లు
పెట్టుకుని 'అట్లా పదిమాట్లు అప్రయోజక
డని అనకండి అదే ఆశీర్వచనమౌతుంది
వాడేదో ప్రబల విరోధి మీకైనట్లు,
మీరో-ఏదో సాధించేట్లు మాట్లాడకండి.
కాపు చాలా కష్టంగా వుంటుంది పొర
పాటున మీరు తండ్రి- కొడుకు లయారు
కాని, 'అంటూనే ఆ విడ కోకరద్ధ
కంకకావటం, నాన్న చిరాగ్గా పైమీద
ఉత్తరీయాన్ని ఝాడించి 'అమ్మాయీ
కాళ్లకు నీళ్ళుతేవే' అని పురమాయించి
ఆ ప్రసంగాని కక్కడికి స్వస్తి చెప్పటం
జరిగేది ఎంతి తప్పిద్దామనిప్రయత్నించినా
అమ్మ కీతరహా సంఘటనలు తప్పనిసరిగా
కారపల్లేవి

అందులో నేను అర్జంటుగా డబ్బు
పంపమనిత్రాసే జాబులు- వాటి పర్యవసా
నంగా యింట్లో 'లంకాయాగం' పూర్త
యేదీ అమ్మ రెండుపూటలు పస్తుండటమో
నాన్న అమ్మ చెడామడా దులిపేసుకోవ
టమో జరిగేది ఇంకెందుకు నాకు కాలేజీ
లో అంటే క్రతి మనియార్డరు కాలాపు
పరిశోధన సాగించి ఆ కూపన్లను కాపన
క్రాయంగా ఆధారంచేసుకొని చరిత్రలు,
జ్యోతిష్యాలు, నిమర్శలు వ్రాసిఎంతమందైనా
పి. హెచ్. డిలు కావచ్చు

ఏతే యిందులో ఒక సుగుణంవుంది
కొందలున్నచోటవర్షంపుష్కలంగాకురిసి
నట్టుతీవ్రమైన కేడిమికిగాలిపల్చబడి అంత
రిక్షానికి కనికి, చల్లనిసముద్రపుగాలికి చోటి
చ్చినట్లు, వరదలవల్ల భూమి సార అతమైన
ట్లుగా మానకుండా మా నాన్నకు కోపం
వస్తే 'నేను వందపంపమని వ్రాస్తే' నూట
యాభై పంపుతూ యిటే జాగ్రత్తగా
వాడుకోవలసినది యింక పంపేదిలేదని
కచ్చితంగా వ్రాస్తాడు

నేనండుకనే ఆయన నన్నెన్నన్నా
తలెత్తను. పోరెత్తి సమాధానంకూడా
చెప్పను పరుపు చుట్ట-పెట్టి చేతిసంచి
తెచ్చి కూలివాడు ఘంట్లో పెట్టగానే
నాన్న ఆగది ఖాళీచేస్తాడు- 'వాడి
పామాను అందులో సర్దమని' మళ్ళీ-నేను
శేలవులకు వెళ్ళేరోజున 'డబ్బుజాగ్రత్త గా
వాడమని చెప్పవాడి కాస్తా' అని
అమ్మను హెచ్చరించిపోతాడు అంటే-
అంతకుమించి ఆయన కూట్లాడడు నేను
ఆయన కలిసి కులాసాకబుర్లు చెప్పకోనట
మాటేది లేనేలేదు ఆయనకు మనస్సులో
జాలిమాద ప్రేమవున్నదో లేదో ఎన్నడూ
బైటకు కనపడదు మేము ప్రబల
విరోధులకు మల్లే వున్నప్పటికీ
మా మనస్సుల్లో ఎక్కడో అజ్ఞాతంగా
వున్నానంటుంది ఏదోసంబంధం ఆయన
నన్ను దుమ్మెత్తిపోస్తాడు నాకు కావల
సినదానికన్నా ఎక్కువే పంపుతాడు
డబ్బు నేను ఆయన ఒకరికొకరం ఎదురు
పడం నేను ఆయన్ను తప్పించుకునే
తిరుగుతాను ఆయన నేను వున్నప్పే
తెలియనట్లుగా మనలుతారుసాధ్యమైనంత
వరకు

నేను స్కూలుఫైనలు చదివేవరకూ
'ఏంరా చదువుకుంటున్నావా?' అంటూ
అవీ యివీ అడుగుతూ పలకరించేవాడు
నాకు స్నేహితులెక్కువయారు ఈలోగా
ఒకటి రెండు విషయాల్లో ఆయన నా
మీదగల అభిప్రాయాన్ని మార్చుకుని
ముఖావంగా వుండ నారంభించారు నేను
అట్లానే వుండేవాడ్ని మా యిద్దరకూ
మధ్య అమ్మ రాయబారం నడుపుతూండేది
అందుకు ఫలితంగా అతుంతలు నెత్తిన
వేసుకోవలసివచ్చేదికూడా అప్పుడప్పుడు
నేను స్కూలుఫైనలు చాటాను అమ్మ
ఆవాళ ఎంతో ఉత్సాహంతో నాన్న
రాగానే 'మీ వాడు స్కూలుఫైనలయిం
దనిపించాడు విన్నారా'-అంది 'సంతో
షించు'అన్నాడాయన 'కాలేజీలోచదువు
తానంటున్నాడు'అంది అదేసందర్భంలో
'చదివించు'- అన్నాడాయన క్లుప్తపరిగా

మళ్ళీ-పెళ్లి విషయంలోనూ అంతే-
వాళ్లువచ్చి మాట్లాడినిస్తాము మీవాడికని
అడిగారు 'అదుగో తల్లినడగండి వాడి
కామె జాబుప్రాస్తుంది. ఆవిడకు వాడికి
యిష్టమైతే నాకేం అభ్యంతరం లేదు'
అని చెప్పి పంపాడు అమ్మ నాకు కబురు
చేసింది చెల్లాయి సుబ్బులు, నేను, అమ్మ
పెండ్లి చూపులకు వెళ్లాం 'ఆ అమ్మాయి
కొంచెం నలుపు ఉట్టు బారెడుంది. నేను
నుంచురలే నాకు మోచేతుల్దాకా వస్తుంది
చీకట్లో నల్లటి నీళ్లలో చంద్రబింబం
ముక్కలు ముక్కలుగా తునకలు తునకలై
మిలమిలమెరిసినట్లుగా మెరిశాయి కళ్లు
రెండూ ఆ పిల్లకళ్లనుచూసి చేసుకున్నా
ను దానిపేరు శ్యామల తరువాత ఆ పిల్ల
చాలా పెంకెదని తెలిసింది ఒకరు చెప్పే
దేమిటి ఆ పెంకెతన మా కళ్ళల్లో నే
వుంది అప్పుడు పొట్టిగా

రచన

పురాణం సుబ్రహ్మణ్యశర్మ

కొంచెం బొద్దుగా వుండేది వాళ్లు అడ
బడుచుకు లాంఛనాలు,మా అమ్మకు బియ్య
పరాలి లాంఛనాలు చెల్లించారు. నాకు
గడియారం, సైకిలు, యింకా పదహారు
వందల పదహారు వరకట్నము చదివించి
శ్యామల నిచ్చారు నేనీ పిల్లచేయి బుచ్చు
కుని అగ్నిహోత్రాలయిన తరువాత, వాళ్లు
పిలిచేదాకా ఓ పక్కన నుంచుండి పో
యాను ఈ మధ్యలో ఒక తమాషా జరి
గింది పెద్దవాళ్లు పిల్లలందరికీ హెచ్చరిక
చేశారు ఏమని? 'పెళ్లి కూతురు పెళ్లి
కొడుక్కి మధ్యగా వాళ్లిద్దర్ని తప్పించు
పని ఎవ్వరూ పెళ్ల కూడదని' ఎవరో ఒక
ళ్లిద్దరు ఎల్లలు మేం నుంచున్న చోటునుంచి
మమ్మల్ని వెనుకనుంచివచ్చి బాటబోయా
రు శ్యామల నాచేతిని వదుల్చుకొని ఆ
పిల్లవాడి నెత్తిమీద రెండు అంటించింది
వాడు 'పెళ్లి కూతురు మొట్టింది కయ్యో'
అంటూ అరుస్తూ పోయాడు అందరూ
నవ్వారు నేనూనవ్వాను ఈ చందమామ
తునకల్లాంటి కళ్లు మిలమిలా మెరిసాయి
సిగ్గుతో తరువాత తెల్లవారుజామున అప్ప
గింతలు జరిగాయి అప్పటికి రెండు
రాత్రులనుంచి నిద్రలేదు ఆ పీటలమీద
నుంచి మమ్మల్ని లేవదియ్యకుండా శో
వాళ్ళంతా అలకపాన్పు పర్దటానికి
పోయారు శ్యామల జోకుతూ నా బుజా
న్నానుకుని నిద్రపోయింది నేను కదిత్తే
లేస్తుంది పాపమని ఒకచేత్తో తలగాయ
నదిమిపట్టుకుని కూర్చున్నాను ఆడవాళ్లు
మమ్మల్ని చూసి నవ్వుకున్నారు మా
అమ్మ నాన్నను పిల్చి, చూడండి 'మీ
కోడలు కొడుకును' అని నన్ను శ్యామ
లను చూపెట్టింది నాన్న దాన్ని పడుకో
నివ్వమని చెప్పి కొద్దిగా నవ్వాడు ఆవాళ
నా మనస్సు నెవరో దున్ని ఏతాముతో
ఎత్తి మెరకచేసుకు నీళ్లుతోడినట్లుగా అని
పించింది

మళ్ళీ యిన్నాళ్లుగా శ్యామలను చూడ
లేదు కాలేజీలో ఏమీ తోచనప్పుడు
పుస్తకాలవెనుక 'శ్యామా సుబ్రహ్మణ్య
ము' 'శ్యామలా సుబ్రహ్మణ్యము' అని
రాసుకోటిలా వ్రాసుకు పోయేవాడ్ని.
కొందరుమిత్రులు 'మేనకా విశ్వామిత్రము,
లా యీశ్యామలాసుబ్రహ్మణ్యమేమిటోయి
ఆశేవార

మేనకకోపం తనూ తనమేనా వలపులు
జిమ్ముకోకుండుకు ఒకరినొకరు విడవకుండా
అడుగుల్లో అడుగులేసుకుంటూ ముచ్చటగా
బ్రతకటంకోసం 'వసంతాన్ని' గట్టి
నిలవేసాడు- మన్మథుడి ఫరివారానికి ఎడ
తెగని పని కల్పించాడు కాని నా కేదీ
సాధ్యమవటంలేదు. మూతేళ్ళు దాటిపో
యినా కరవుదీరా నాశ్యామలను, అమె
చిన్ననోటిని, మెరిసే అకళ్ళను చూసే
అదృష్టానికి నోచుకోలేదు ఎప్పుడూ
ఏదో పరీక్షలో చదువులో - వల్లకాడో
అడ్డమొచ్చేది

'పరమొగిరమ్మొ దాని తలపై ఒక
దోసెడు మన్ను చల్లి' అన్నట్లుగా అని
పించేది ఆమమతను వదుల్చు పసేందుకు
సిగిరెట్లు - సినిమాలు స్నేహితుల్ని ఆశ్ర
యించాను డబ్బు రెండుచేతులా కర్చు
పెట్టేవాడ్ని, ఒకమాటు దసరాలకువెళ్ళి
నపుడు శ్యామలను 'సినిమాపాట' పాడ
మని కోరాను నాకురాదని 'యాహీమా
ధవ -' పాడింది తరువాత చాలాకోజుల
వరకు కాలేజీలో పిలుచుకోవడ్డల్లా
ఒంటరిగా కూర్చొని,

"యాహీమాధవ! యాహీకేశవ!
మాధవ కేశవవాదం
తానమనుచరపరసీరుపాలోచన
యాతనవారతి విషాదం" అని కూని
దీర్ఘాలు తీసుకుంటూ కూర్చునేవాడ్ని

నాన్నకు శ్యామలంటే అది చాలా తెలి
నైనదని, నేను దానికి తగనని అభిప్రా
యం కూడా వుంది దానిని చాలామంచి
సలాలని ముందునుండు నా పసవాసం
వలన అది చెడిపోవచ్చని ఆయనకు గట్టి
నమ్మకం అందుకనే దాన్ని అప్పుడప్పుడు
దగ్గర కూర్చోపెట్టుకుని - యింటిలెక్కలు
తన కోర్టు వ్యవహారాలు - కాకీలు వసూళ్ళు
పొలం కవులు కిర్వటం,దగ్గరనుంచి ఏపొలం
మీద ఎంతకిస్తు వసూలవుతున్నదీ అన్నీ
దానికి చెప్పేవాడు నామీద కసి అంతా
ఆయన దాని ద్వారా తీర్చుకునేవాడు

ఆయన దానిచేతికి తన పెద్దపెట్టెశాళం
చెవులుకూడా కప్పగించేవాడు అందులో
డబ్బులెక్కపెట్టడం తీయడం ఎవరికైనా
యివ్వటం యీ పనులన్నీ కోడలున్న
నాలుగురోజులు దానిచేతిమీదుగా జరగ
నిచ్చేవాడు అప్పుడప్పుడు మా అమ్మ
తనకుసహాయానికి శాలజేపానికి శ్యామ
లను నాలుగురోజులపాటుంచుకొని వాళ్ళ
యింటికి మళ్ళీపంపుతూవుండేది అది
వున్న నాలుగురోజుల్లో ఈ ముచ్చటలు
జరిగేవి అప్పుడు నేను కాలేజీలో వుండే
వాడ్ని అమ్మ యింటికిరాగానే ఈ సంగ
తులన్నీ చెప్పేది విచిత్రంగా వర్ణిస్తూ,
నేనుకొంతశ్రద్ధగా కొంతనిర్లక్ష్యంగా విని
వూరుకునేవాడ్ని శ్యామలచేత యింకో
తమాషా చేయించాడు నాన్న

మార్చిలో మిగిలిపోయిన పరీక్షలకు
సెప్టెంబరులో కూర్చోవబోతూ జాబు
వ్రాశాను, నేనెప్పుడు ఎవ్వరికీ, ఆనవస్త
రంగా ఉత్తరంవ్రాయను ఏదో ఒక
అవుసరంవుంటేతప్ప అదైనా కావల
సినది డబ్బు అదికూడా చాలాక్లుప్తపరిగా
వ్రాసేవాడ్ని 'పరీక్షలకు దరఖాస్తు
కట్టాలి ఇక్కడ గదితీసుకుని ప్రత్యే
కంగా చదవాలి ఫలానా తేదీలోపుగా
యింతమొత్తము పంపకపోతే ఏ నూతి
లోనో గోతిలోనో దూకాలిసివస్తుంది'

అప్పుడు శ్యామల యింటిదగ్గరనోములు
నోచుకుంటోంది నాన్న దాన్నిపిలిచి
దానిచేత జాబువ్రాయించాడు. అట్లా ఏ
భార్యచేత యింతవరకు యిటువంటిలేఖ
వ్రాయబడివుండివుండదు అది శ్యామల
చేత వ్రాయించాడనటానికి నిదర్శనం
ఏ స్త్రీ తనంతటతానుగా మొట్టమొదట
పారిగా జాబువ్రాస్తూ భర్తనుచిన్నాట్లు
పెట్టి సాహసించదు ఎక్కడో నూటికి
కోటికి నాన్నవంటిమనిషి పురికొల్పితే
తప్ప శ్యామలవ్రాసిన జాబులోనిసారాంశాలు
మొదట్లో నవ్వుతెప్పించినా, తరువాత
చాలాబాధపడ్డాను ఈ బ్రతుక్కి యీ
పిల్లచేతకూడా చివాట్లు తినేయోగ్యత
వ్రాసినదికాలోలనిపించింది నేను శ్యామ
లకు జాబువ్రాద్దామనుకున్నాను
కాని వ్రాయలేదు పరులేయని యొన
రించినసరవర! అప్రియముతన
మనంబున కను, దానొరుల కదిసేయకు
నికి' అన్న పరమ ధర్మ పథాన్ని జ్ఞప్తికి
తెచ్చుకొని అగ్రహాన్ని దిగమింగాను ఈ
విధంగా నా సహధర్మ చారిణి నాకు వ్యతి
రేకమైన భిన్న భావాలను ప్రదర్శిస్తూ,
నన్ను సంస్కరించే వుద్దేశంతో వ్రాసే
లేఖలో "మనస్తారములని, శ్రీరామ,
చిత్తగించవలెను' పిట్టన్నిటి నీ మనవా
యించి—

"మీరు ఐదు వందలు పంపమని
వ్రాశారు మనయ్యా ఎంత కష్టపడితే ఐదు
వందలు కూడబెట్టి కలుసుకోగారో మీకు
తెలియదా మూడు నెలలు మీరు లేజవా
డలో ఎందుకు? మీరు మూడు నెలలు
దీక్షగా చదువుతారని ఎవరనుకుంటారు?
అనుకుంటే వాళ్ళది తెలివి తక్కువ తన
మంటాను మీకు సినిమాలు - స్నేహితులు
ఎక్కువ ఎప్పుడూ యింట్లో వుండరని
ఎక్కడో ఎవరితోనో తిరుగుతూ వుంటా
రని విన్నాను అదే నిజమైతే మీ చదువు
పాడగినట్లే కనుక కుటుంబ పరిస్థితులు
గ్రహించుకుని మూడు వందలతో సర్దుకు
పోవలసినదిగా మామయ్య వ్రాయమ
న్నారు' మీ శ్యామల

నాకు శ్యామల మీద వచ్చిన ఆగ్ర
హాన్ని మూడు వందల రూపాయల మణి
యార్డరు కొంత తగ్గించినప్పటికీ అంత
ర్యంలో స్వాభావికమైన మనో వ్యాకు
లాన్ని అనుభవిస్తూనే ఆ సుముహూర్తం
కోసంఎదురుచూడ సాగాను శ్యామల, నా
కళ్ళముందు చిలిపినవ్వు నవ్వే శ్యామల
నన్ను అదమాయించి నామీద ఆజమా
యిషీ చేసే పరిస్థితుల్లోకి వచ్చినదా!
ఇంకుకు సంతోషించాలో ఏడవాలో
నాకు నిర్ణయం కాలేదు మొదట్లో
వ్రాద్దామనుకొన్న సమాధానం వ్రాయక
పోవటం మేలే అయింది ఎదురు
చూస్తూన్న సుముహూర్తంలో ఒక పని
ధగా క్రతువు నిర్వహించటాని కుపయుక్తం కావచ్చేమో

నేను చదివాను పరీక్షలకు కూర్చో
న్నాను బాగా వ్రాశాను ఇంటి కొచ్చే
కాను ఎవ్వరూ నా నంబరడగలేదు నేను
చెప్పలేదు నా జయాపజయాలతో నిమి
త్తంలేనిచోట నేను చేతులుకాళ్లు కట్టు
కుని ఎంతకాలం కూర్చుంటాను,

నేను ఎదురుచూస్తూన్న సుముహూర్తం
త్రోసుకుని ముందుకొచ్చింది

'ఏంరా నాయినా! ఆ కాస్తా అయిం
దనిపించుమంటావా నాకూ కాస్త తోడు
గావుంటుంది నీకూ తోస్తుంది యింటి
దగ్గర గదిలో గోళ్లు గిల్లుకుంటూ కూర్చో
నవసరంలేదు' అంది అమ్మ ఒకరోజు
కాఫీలు వేళ

'నాకు అది లేకపోయినా తోస్తుంది
లేవే-' యిక మనస్సులో అభిప్రాయానికి
ఏమీ సంబంధంలేని ముక్క అమ్మ మళ్లీ
అందుకుంది- 'మనపిల్ల సెంతకాలం
పరాయివాళ్ల యిట్లో వుంచుతాం కనుక
మన నట్టింట్లో తిరుగుతే మనకు మన యిం
టికీ అందంగాని-ఏమంటావే?' అని

'అబ్బో! అంతకంటేనా-కావలసినంత
అందం-అప్సరసలు మనదొడ్లో మకాం
వేసినట్లేగా-యింక అదేముంది?' అన్నా
న్నేను

'నిన్ను పిలుస్త నీఅభిప్రాయం తెలుసు
కోడానికొక్కదురా కాస్త విజవాడవెళ్లి
చూసి ఓ పట్టుచీర యింకా క్రొత్త బట్టలు
ఓ కాసు కొనుక్కువస్తావని'

'నాల్లకాసు-నాకేమీ తెలియదు! నేను
కాళ్ళగ్లాసు నేలమీద బోర్లించి చేతులు
కడుక్కుంటూ అన్నా మనస్సులో క్షుద్ర
గట్టుకుంటూన్న భావాలు విడదీసి చిక్క
పడ్డకున్నాను అమ్మ మళ్లీ అంది 'అట్లా
అంటే ఎట్లాగరా-మువ్వు వెళ్లి దానికొక్క
పట్టుచీర తెచ్చుకో' నేను తల
కాయ అడ్డంగా ఆడించి-'ఆవిధిలోకూర్చు
న్నాడు-ఆయన్ని ఇళమను నేనైతే
డబ్బు దూబరా అవుతుంది' అన్నమాట
వెంటనే నాన్నను పిలిచి 'ఆగదిలో కూర్చు
న్నాడు వాడిపెళ్లానికి పట్టుచీర-ఓకాసు
యింకా క్రొత్త బట్టలు తేవాలి ఎప్పుడు
తెస్తారు?' అంది

'ఇదుగో మనిషిని పంపిస్తాను ఆచీర
ఎట్లాగుండాలి-ఎంత కరీదులో తేవాలో
అన్నీ అతనికి చెప్పు' అని నాన్న ఎవరోన్ని
పంపాడు అమ్మ ఏవోలక్షణాలుచెప్పింది
నాకేమీ సంబంధంలేనట్లు గదిలో
కూర్చుని శ్యామల వ్రాసిన
ఉత్తరంలోని పంక్తులకు పంక్తి ఒక్కం
టికీ పదిపదాలు పదానికి పగటున మూడు
తురాలు, అతురానికో శ్యామల చొప్పున
వాయట్టూ కొన్నిచేల మంది శ్యామలలు
చేరి పరిహసిస్తున్నారు నవ్వుకున్నారు
కేరింతాలు కొడుకున్నారు ఏవో అనుకు
కున్నారు నాకు కోపం మొచ్చింది 'తన
కనిపట్లా తీర్చుకోవటమా' అని మనస్సు-
పన్నాగాలు అల్లిఅల్లి కొన్ని ప్రణాళి
కల్ని సిద్ధం చేసి తయారుగావుంది

నేను ఎదురుచూస్తూన్న సుముహూ
ర్తం చాలా సమీపానికి వచ్చింది నేను
చూసిన శ్యామల నా మోచేతి క్రింది
శ్యామల - చుందమామను నల్లటినీళ్ళలో
చిలికినట్లుగా చీకట్లో మెరిసే అందమైన
కళ్లు గల ఆ శ్యామల యిప్పుడు సర్వవిధ
బాధరోష్టి చేయకూరాయన చెప్పినట్లు
కచభారకు ఛభార కటిభారములచేత,
అడుగులు చాలా బరువుగా మందంగా
పడతాయి చూపులు తూపులకు మల్లేగా
కుండా బంధనాలు కట్టుకొళ్ళకు మల్లే
మనస్సును బంధించి వేస్తున్నవి వాళ్ళిం
ట్లో అందరు నన్ను పలకరించారు
ఎవరో కరీక్షు ఏట్లా వ్రాశావన్నారు పాన
కంలో పుడకలా, నేను చాలా హేళనగా
చూసినవ్వాను అగ్నిహోత్రాల దగ్గర
నన్ను తాపకూ కూర్చుని ఎవర్లూ చూడ
నప్పుడు ఒకటి రెండుసార్లు దొంగతనంగా
నాముఖం కేసిచూసింది ఆ మర్మంనాకు
బాగా తెలుసు ఆ చూసే ముందు కొన్ని
వూహలు ఆమెలో బలమైన కోటలు కట్టు
కున్నాయి ఆ కోటలమీదుగా ఆమె
జయభేరి మ్రోగించబోయింది. నేను
మాడోసారి నావంక దొంగతనంగా చూడ
బోయినపుడు ఆమెను ముట్టడించి కొద్దిగా
నవ్వాను శ్యామల మనస్సులోని కోట
లను యీ ఉప్పెన ముంచబోయింది మళ్ళీ
తప్పించుకుని కోటల్ను కాపాడుల కాన
బోయింది ఆకోటలకు నాన్న వేసిన పునా
దులు చాలా బలమైనవి ఆ అభిప్రాయాల
బలం పెరిగిపోవాలంటే శ్యామల మారిపో
వాలి ఈమార్పు ఒక్కపారిగా రావటం
కోసం నేను కాచుకొని వున్నాను. అట్లా
అన్తే అది అవిడలో విప్లవాన్ని తెచ్చిం
దన్న మాట అగ్నిహోత్రాల దగ్గర మళ్ళీ
ఒకర్నొకరం చూసుకునే అవకాశం లభిం
చలేదు. మేమొకర్నొకరంచూసు గో వ
టాల్ని పనిపట్టిన ముత్తైదువులు తిన
బోతూ రుచులెందుకక్రా అడుసు తా
రన్నట్లు మాకేసి మాసి నవ్వారు

నేను శ్యామలకేసి చూశాను ఆమెలోని
కోటకిలుపులు బిగించుకునివున్నయి నాన్న
బెజవాడనుంచి తెప్పించిన పట్టుచీర-తలం
టోసుకున్న తలలోని పూలచెండు చేతిలో
పట్టు చౌకుమాలు తలకాయ వంచుకుని
దూరంగా తలుపునానుకుని అరికాలినెత్తి
బొటనవ్రేలిమీద దృష్టినిలిపి నిల్చుంది

నేను రెండు చేతులు చాచాను వచ్చి
వ్రాలుమని శ్యామలకు ధైర్యంలేదు నేను
ఎత్తిన బాహువులు దించి తలుపు దగ్గరకు
నడిచిపడిచేతితో ఆమెను పొదివిపట్టుకుని
దగ్గరసా ఆదుముకున్నాను ఒక్కటొక్క
టే నాన్న వేసిన పునాదులు సడలసాగినై.
నేను అట్లానే నడిపించుకుని వెళ్లి మంచం
మీద కూర్చోబెట్టాను దిగి నావంకచూడ
కుండా తలను దించేసుకుని చేతులను నా
మెడచుట్టూ వేసేస్తూ-

"నేను మీరు చాలా దుర్మార్గులని వి
న్నాను" అంది నేను ఆమెడ క్రిందనుంచి
చేతిని పోనిచ్చి ఆకళ్ళను నా వైపుకు
త్రిప్పుకుని-ఆచందమామ తునకలను పెదిమ
లతో గౌరవించాను శ్యామల నాలో యి
మిడిపోతోంది ఇప్పుడు మాయిద్దరిలోనూ
కలద్వేషాలు భిన్నాభిప్రాయాలు కరగు
తున్నయి శ్యామల మనస్సులోని కోటల
మీదుగా బ్రహ్మాండమైన ఉప్పెనవచ్చిన
టయింది మళ్ళీ నాకేసిచూస్తూ నేను తన
కేసి చూడనప్పుడు 'మీరు నిజంగా దుర్మా
ర్గులు కారా!' అంది నేను నవ్వాను

'నేను మీకు వ్రాసిన ఉత్తరానికి కోప
మొచ్చిందనుకుంటాను' అంది ఉత్తరంలో
నిపంక్తులకు పంక్తి ఒక్కంటికి పదిపదాలు
పదానికి పగటున మూడుతురాలు అతురా
నికో శ్యామల చొప్పున నాచుట్టూ కొన్ని
చేల మంది శ్యామలలు చేరి పరిహసిస్తు
న్నారు, నవ్వుకున్నారు, కేరింతాలు కొ
డుకున్నారు ఒక్కొక్క శ్యామల నొ
క్కొక్క సుబ్రహ్మణ్యము చేయి పిధాలు
గా పవిత్రముఖాలతో చుంబించి నాకు
పరిష్వంగమున అదుముకొని 'ఓడలేయని
యొనరించిన' అన్న భావానికి వ్యక్తి
నిస్తున్నారు శ్యామల కోట
తలుపులు గభీమనికూలినై.

కాకినాడలో అమ్మకానికి

"ఇన్‌వెర్ లైయర్" కలెక్టరు ఆఫీ
సుకు సమీపమున ఉన్నది కొలుకొన
దగిన చిక్కులులేని (Free-hold) ఆస్తి,
పెద్ద ఇల్లు, చుట్టూ ప్రహారీ గోడ కలిగిన
దాదాపు రెండు ఎకరాల స్థలము మ్యునిసిపల్
విద్యుచ్ఛక్తి సరఫరా, నీటి సరఫరా మెయిన్
లకు కలుపబడియున్నది తక్కువలేమి ఖరీదు
గలదు రు 1,50,000/-ల లేక ఆ ప్రాంత
ముల ఆస్థుల గమనించబడును వివరములకు
బాక్సు నం: 411 C/o ఆంధ్రపత్రిక,
మద్రాసు.

వేలంనోటీసు

ప॥ గో॥ జిల్లా బోర్డు ఆఫీసు, ఏలూరు

ఇందు మూలమున తెలియపరచున
దేమనగా, 1-4 1950 తేదీ మొదలు
31-3-1951 తేదివరకు ఒక సంవత్సరమునకు
పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు యాజమాన్య
మున గల రేవులవద్దను, పంటలలోను ఘంట
ములు వసూలుచేయు హక్కులను 9-2-50
తేదిమొదలు 17-2-50 తేది ఆఖరువరకు
బహిరంగముగ వేలము వేయబడును.
పాటపాడ దలచుకొన్నయెడల వివరములు
యీ జిల్లాలోని హైకోర్టు అసిస్టెంటు
యింజనీరు ఆఫీసులోగాని హైకోర్టు సూపరు
టెండెంటు ఆఫీసులలోగాని, లోకలు ఫండు
యాడమినిస్ట్రేటరు ఆఫీసులలోగాని, జిల్లా బోర్డు
ఆఫీసులోగాని తెలుసుకొనవచ్చును

(సం) యం. సీతారామదాస్
అధ్యక్షులు, ప॥ గో॥ జిల్లా బోర్డు, ఏలూరు



సంపూర్ణమైన బియ్యపు మిల్లు

జనవచ్చంమీద అమర్చబడిన మా తమ మర
వలన శ్రమం చెయ్యటం సులభంగా జరుగు
కుంది చక్కని పనికనంతో నిర్మింపబడింది.
ఉత్తరమున ఇంగ్లీషులో వ్రాయండి.
యూనియన్ ఇండస్ట్రియల్ వర్క్సు
బియ్యం పప్పు మిల్లుల మెషినరీ
తయారుచేయువారు
మహాలు రోడ్డు. (కాశా) బి. బి, సి. ఐ రైల్వే



నవమేహములు మేహపొడలు, మధుమే
హపుపుళ్ళు చర్మవ్యాధులు, కుష్ఠు పుండ్లు,
కిళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అందించు
టలో అద్భుతమైనది 2 దస్సీలదాదాపు 20తుల
ముల దస్సీ రు 2-0-0 పోస్టేజి ప్రత్యేకం.
పి. శి. ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేమి వెల్లూరుజిల్లా
బ్రాంచి: 7. సీమమొదలియారి, మదరాసు

ఏజంట్లు: కార్ అండ్ కంపెనీ,
3, తంబు చెట్టి వీధి మదరాసు 1.